The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) WEDNESTDAY 28-6-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు.

102681

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ ఆషాఢ శు॥ ౫ బుధవారము ౨౮-౬-౧౯౩౩ ౧౩౪౨ ఫ॥ { సంచిక ౧౬

"బీరారు యువరాజు"

వేల్సు యువరాజువలె

జూను ౨౩ వ తేదినాడు సిమ్లానుండి వచ్చిన శ్రీప్రెస్సు సందేశము మ. ఘ. న. నిజాం ప్రభువుగారు ఆనరబిల్ రెసిడెంటు కీస్ దొరగారికి ప్రయాణకాలపు సత్కారమును జేసినప్పుడొసగిన యుపన్యాసమందు పేర్కొనబడిన బీరారు సమస్యా పరిష్కారమునుగూర్చి చర్చించుచున్నది. సిమ్లా అధికారులు ఈ విషయమున ఏమియు మాట్లాడుటలేదట. అయినను చక్రవర్తిగారికి నిజాం ప్రభువుగారికిని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు ముగిసినట్లును, బీరారు ఫెడరేషనలో జేరుటకు షరతులు ఏర్పరుపబడినట్లును తెలియుచున్నదట. త్వరలోనే ఈ విషయమునంతయుగూర్చి ఒక ప్రకటనను ప్రభుత్వమువారు చేయువచ్చునని ఆ శ్రీప్రెస్సు సందేశ మూహించుచున్నది. నిజాం ప్రభువుగారి ఉపన్యాసములో సంతోషము వెల్లి విరియుచున్నట్లున్నదనియు, అందువలన నిజాం ప్రభువుగారు బీరారు విషయమున కోరినదానిలో ముఖ్యాతిక భాగము లభించి యుండవలెననియు, ఈ విధముగ వారికి మంచిలాభమే వచ్చియుండుననియు ఆ సందేశము లెక్కించుచున్నది. షరతుల విషయము ఊహించుచు సదరు సందేశము బీరారుయొక్క ప్రస్తుత పాలనాపద్ధతి అట్లే యుండవచ్చునుగాని నిజాం ప్రభువుగారి కుటుంబమునుండి ఒక రాకొమరుని నిజాం ప్రభువుగారు పేర్కొన్న పిమ్మట చక్రవర్తిగారి అనుమతితో ఆ రాకొమరుడు బీరారుకు డిప్యూటీ గవర్నరుగా నియమింపబడవచ్చునని తలచుచున్నది. బ్రిటిష్ రాజుగారి కుమారుని వేల్సు యువరాజని చెప్పినట్లు నిజాం ప్రభువుగారి రాకొమరుని బీరారు యువరాజనవచ్చునట. అయితే, బీరారు చేరములో డబ్బువిషయ మెట్లుండెను? నిజాం ప్రభువుగారు చెప్పిన మాటలకు బీరారు ప్రజలిప్పు డనుభవించుచున్న రాజకీయ స్వాతంత్ర్యము నశించి వారుకూడ హైదరాబాదీయుల రాజకీయస్థితికి వత్తురా?—అను ప్రశ్నలను శంకించి శ్రీప్రెస్సువారిని నిరుత్తరములనుగా వదలినది.

శాసనోల్లంఘన విరతి: కొందరి అసమ్మతి

మరియొక ఆరువారములు శాసనోల్లంఘనోద్యమమును నిలిపి యుంచవలసినదని ప్రస్తుతము కాంగ్రెసు అధ్యక్షులుగానున్న అనేగారు ఉత్తరువు గావించుట కొందరికి యుచితముగా తోచుటలేదు. మొదట ఒక ఆరువారములు ఆయుద్యమమును ఆపుటయే కలన కాంగ్రెసు ఓడిపోయినదని సర్కారువారు తలచినట్లు కొందరు అభిప్రాయపడిరి. ఇట్టిఅభిప్రాయము బలపడి కాంగ్రెసు గౌరవము తగ్గునేమో యనికొందరికిభయము. కాబట్టి శాసనోల్లంఘనమును ఇంకొక ఆరువారములు నిలిపియుంచిచేయుటలు కట్టుకొని పోవుచుండుటను బదులు యిప్పుడు బైలువెలుపలనుండు కాంగ్రెసువారందరు ఒకచోట చేరవలసి యున్నది. కాంగ్రెసు భవిష్యత్తులో అవలంబింప దగిన కర్తవ్య పద్ధతిని చర్చించి నిర్ణయించుకొనుట వివేకమని శ్రీ ఫెన్నువర్మలు సలహానిచ్చుచున్నది. ఇప్పుడున్న పరిస్థితుల స్థితిని బట్టిచూచినచో అనేగారు నిర్ణయించినదే సరియనియు ఈఆర్థిక మస్త్రములో దేశము చాలక్షీణించి యున్నదనియు శాసనోల్లంఘనమును సాగింప గలస్థితిలో లేదనియు మరికొందరు తలచుచున్నారు. ఇదంతయు విమర్శించిచూడగా అందరు సమానముగా ఒప్పుకొనునదేదనగా కాంగ్రెసువారి కార్యక్రమపద్ధతి మారవలెననుట. ఏవిధముగా మారవలెననుటలో అనేక భేదములేర్పడుచున్నవి. కొందరు కాంగ్రెసుశాసనోల్లంఘనమును పూర్తిగా మానివేయవలెననియు, మరికొందరు కాంగ్రెసువారు యిప్పటికంటె ఎక్కువ తీవ్రముగా పోరాడవలెననియు తలచుచున్నారు. అయితే ఇప్పుడు బైలువెలుపలనున్న అనేగారివంటి కాంగ్రెసువర్కింగు కమిటీసభ్యులు గాంధిమహాత్ముని సలహా అమూల్యమైనదనియు వారిసారథ్యము లేక కాంగ్రెసును నడిపించుట కష్టమనియుతలచుటచేవారు రాజకీయచర్చలలో పాల్గొనుటకు వీలగునట్లు వారియారోగ్య మెప్పటికి బాగగునాయని నిరీక్షించుచున్నారు.

అస్పృశ్యతను సాగనంపుడు

"సర్వం ఖల్విదం బ్రహ్మం
సర్వం ఏకస్మాత్ జాతం"

"జీవునకును పరమాత్మకును భేదములేదు గాన సమస్త మానవులును సమానులే అని భగవద్గీత, బ్రహ్మసూత్రములు, ఉపనిషత్తులు మున్నగునవన్నియును నిష్కర్షగా తెల్పుచున్నవి. అప్రాచీనములగు వేదములలోగూడ నిట్లు నేయున్నది.

"ఆర్యునకును జమీందారునకును, శూద్రునకును అస్పృశునకును, స్వజనునకును అన్యునకును అందరికినిగూడ అనుకూలమైన యీ సందేశమును నేను తెలుపవచ్చును........"

(శుక్ల యజుర్వేదము ౨౬—౨)
(గ్రిఫిత్ అనువాదము)

సమస్తజీవులు సమానులే అను సిద్ధాంతమెన్నడునుగూడ పూర్తిగా నంతరించియుండలేదు. అది ప్రతిధ్వనించుచునే యున్నది.

"సర్వం ఏకస్మాత్ జాతం" అనగా అన్నిజీవులకును మూలస్థానమొక్కటే" అని మన పెక్కు సంవత్సరములకు పూర్వ కాలమందగు శంకరాచార్యులు నుడివెను. గుణసానక సంస్కరణములను ప్రారంభించినప్పటినుండియు విశ్వమానవ సోదరత్వము మనః పూర్వకముగా నామోదింపబడుచుండెను. వైష్ణవకవి యగు చండీదాసును గూడ నిటీవల విశ్వమానవ సోదరత్వమును నిసమగ్రసత్యమునే వెల్లడించెను. "మానవుని మతము" ను నేడు గొప్ప ద్రష్టయగు రవీంద్రమహాకవి గూడ చక్కని కవితలో వెల్లడించుచున్నాడు.

వేదకాలమునను ఉపనిషత్కాలయుమునుండియు, తత్వవేత్త లందరును చరాచరాత్మకమగు సమస్త జీవకోటినిగూడ ప్రేమించుమండిరి. కర్మకాండలు మాత్రము ఆర్యసామ్రాజ్యమును గూర్చి ప్రత్యేక ప్రచారమును గావించిరి. అప్పటినుండియు శూద్రద్వేషము ప్రారంభమైనది. వేదమంత్రములకు కర్మపరమున వ్యాఖ్యాన రూపకములగు బ్రాహ్మణములు (వేదములో నొకభాగము) శూద్రద్వేషమును వ్యాపింపజేసినవి. ధర్మసూత్రములీ విభేదమును మంచిపద్ధతి నొందించినవి. స్మృతులింకను తీవ్రముగా బోధించెను. "ఒక శూద్రునియొద్దనుండి ఒక బ్రాహ్మణుడు బియ్యమును (అన్నమును) స్వీకరించినచో అటుతర్వాత పుట్టినవిడిదు శూద్రుడుగ పిచ్చినేయువలెను" అని విధింపబడెను. ఈరీతిగా ప్రారంభమైన యీ అవకాశము క్రమక్రమముగా వ్యాపించి చివరకు అస్పృశ్యతగా పరిణమించినది. ప్రాచీనులకు నుపజీవనలలో దీనిని బోధించినవారు కొందరున్నను లేరు.

"ఏకమేవాద్వితీయం" అను విఖ్యాత సిద్ధాంతముచూట్టును అస్పృశ్యత అను విషవల్లి చుట్టుకొనుట చాల ఆశ్చర్య

కరమే యగును. ఇప్పుడు మొదటిసిద్ధాంతము మూలవిరాట్స్వరూపమాత్రముగా నున్నది అస్పృశ్యత ఉత్సవవిగ్రహము వలె వన్నికడలను చరించుచున్నది. ఒక భక్తుడు ,,సర్వం ఖల్విదం బ్రహ్మ'' అను మంత్రమును జపము చేయుచుండగా నొక అస్పృశ్యుని చూచుట తటస్థించెను. అంతటితో వలని జప మంతరించినది. తనపవిత్రత నెటుల కాపాడుకొనగలనను అం దోళన మధికమైనది. అందువలన, సహజముగా నుండవలసిన దయ, ధర్మము మన్నసుభావము లన్నియును తొలగిపోయినవి. కాని తాను చాల పవిత్రుడననియే అతడెల్లప్పుడును తలంచు చుండును.

ఈ అస్పృశ్యత ఎటుల కలిగినది?

ఇది పరిశుద్ధతకొరకేర్పడినను, మరెందుల కేర్పడినను దీనిచరిత్రను గూర్చి విఖ్యాతమతనాయకులేమి తెలిపినను గూడ ప్రస్తుతము మనకు దీనిప్రయోజన మేమియును లేదు. తమ పవిత్రతయందు సనాతనులకుగల పట్టుదలయును ఆగామ్య ముగు వేదాంతమునందు వారికిగల సంతాపకరమగు ప్రేమయు నుగూడ ప్రస్తుతకాలమువారికి రుచింపవు. వారివాద మసహ్యకరముగా నుండును. ఇదియొక మతవిశ్వాసమనుట హాస్యాస్పదము. అత్యుత్తమ వేదాంత సిద్ధాంతములను వెల్లడించిన హిందూ మతమునకు చేరినవారే అస్పృశ్యతను పాటించుట చాల విషాదకరము. హిందూమతమును విశ్వమానవ సంఘమున కనుకూలముగా నెన్నడో సవరింపవలసి యుండెను. మతములో నైనను లోపములున్నచో మహాత్ము డెన్నడును మిన్నకుండడు. ,,మతముపేరిట వాడుకలోనున్న చెడ్డ సిద్ధాంతముల నన్నిటిని నేనంగీకరింపను. నేను సహింపను'' అని మహాత్ము డనుచున్నాడు. (౨౭-౪-౧౯౨౧) ఇప్పుడుమిక్కిలి స్పష్టముగు విషయమును మనము హిందువులకే నచ్చచెప్పవలసి యుండు టనుబట్టి మన మెట్టిస్థితికి వచ్చినదియును విదితము. కావున, శాస్త్రములపైననే ఆధారపడువారి అభిప్రాయములను మనము లక్ష్యపెట్ట నవసరములేదు. మతముపేరిట మానవుల హక్కులను హరించుట చాలక్రూరము. ఇంకనుదూరముగ సత్యమునకు జీవితప్రకాశము ముందర యిట్టి మనకసిద్ధాంతము లన్నియును అంతరించుట నిశ్చయము.

పురాణములను వ్రాసిన మనుషులు వ్రాసిన దేవతల ఆరాధనక్రమమునందే అనాథులయొక్కయు అస్పృశ్యుల యొక్కయు పద్ధతులనుగూడ వారు చేర్చియున్నారు. వైదిక దేవతలు అలోపహస్తులైరి. పౌరాణిక దేవతలు వారిస్థానముల నాక్రమించిరి. అనాథులును అస్పృశ్యులును సమాన హక్కులను సహవాసమును కోరెదరేమో అను అనుమానమువలన పౌరాణిక దేవతలను యొక్క సంరక్షణలు కావలసివచ్చినవి. వైదిక దేవతలు స్వేచ్ఛగా చరించుచుండిరి. కాని పౌరాణిక దేవతలకు దేవాలయములలో నిర్బంధవాసము విధింపబడెను. కవాటబంధము యేర్పడుపబడెను. హరిజనులు దేవాలయములలోనికి రాగూడదని నిరోధింపబడిరి!

ఇప్పుడేమి చేయవలెను?

,,హిందూమత మంతరించుటకైనను నేనంగీకరించెదను గాని అస్పృశ్యత నిలచియుండుటను మాత్రము నేను సహింపను'' అని కొండుకోటలు సభ అల్పసంఖ్యాకుల ఉపసంఘ సమావేశములో మహాత్ముడు తన సంతాపమును వెల్లడించుచుండెను. గొప్ప పరివర్తనములవలననే యీ దేవతలు వెనుకలోని ప్రవేశించిరిగాన మరల నిపుడుగూడ సాధ్యతనే అవలంబింపవలెనా? సంఘసంస్కారము జరుగవలెనా? విప్లవము రావలెనా చెప్పగలరు! పరివర్తనముకంటె సంస్కారణమే శాంతిపథము గాన మనము దీనిని కోరెదము. ఎట్లైనను మన దేవతలు స్వేచ్ఛగా ప్రజలతో కలియవలెను.

ఇప్పుడున్న మనము జాతిమతము నిర్మూలించుటకును నిరవధికముగా మాత్రమే అక్కరకు వచ్చుచున్నదను టకెట్టి సందేహమును లేదు. ఇది చాల సంతాపకరము. ,,సహకారము జీవనము అవసరము'' అని ౧౯౨౭లో కాంగ్రె

సుమహాసభాధ్యక్షోపన్యాసమున పండిత మోతీలాలు నెహ్రూగారు నుడివిరి. అదిచేకూరవలెను. కాని అస్పృశ్యత సహజముగా నొకగొప్ప అవరోధమగుటచే నది తొలగవలెను. హిందువులలో అంతస్సాంఘిక విభేదము కలుగుచుండుటచే దీనిని నిరోధింపవలెనని కొందరు తెలుసుకొనియు కొందరు తెలుసుకొనకుండెను పనిచేయుచున్నారు. ఇదితొలగినచో హిందూమతముయొక్క శక్తి మరింత అధికమగును. రాజకీయములలో ఆసక్తిని కలిగించుటనుగూర్చి మనమిపుడు ఆలోచింపగూడదు. అస్పృశ్యతను నిర్మూలించుటకే మనము పూనుకొనవలెను. సాంఘిక నైతికస్థితులను వృద్ధినొందించుటకై మనము ప్రయత్నింపవలెను. హిందూనాగరికత యిట్టిదుస్థితిలో పాతివంశాలను విచారించుచున్న భారతదేశాభిమానులందరితోను మన మేకీభవించెదము. మాకింకొక ఉద్దేశమేదియు నులేదు. అస్పృశ్యత పాటించుట విజ్ఞానద్రోహమగునని మేము నిర్ధారణగా తెలిపెదము'' అని అతులానంద చక్రవర్తిగారు వ్రాసిరి. (హరిజన్)

లక్ష్మీ దేవదాసుల పరిణయము

హిందూ మతవిరుద్ధము కాదు

జూను ౨౪ వ తేదినాటి హరిజన పత్రికయందు ,,పవిత్రాస్నికణములు'' అనువ్యాసములో శ్రీయుత మహాదేవ దేశాయిగారు లక్ష్మీదేవదాసుల పరిణయమునుగూర్చి యిట్లు వ్రాయుచున్నారు:—

,,వారిపురువిని ఒకరొకరిపై ప్రేమ అనేక సంవత్సరముల క్రిందట జనించెను. అయితే యిరువురి తల్లిదండ్రులును ఆ ప్రేమ తాత్కాలిక మోహము కామకదాయని తీర్మానించుకొనుటకై కఠినపరీక్ష చేయుటకు నిశ్చయించుకొనిరి. ఈ పరీక్షను అప్రేమ ఎన్నినాళ్లో ప్రత్యేకముగ అభ్యంతరమును పాటింపవలసుకొనలేను. గాంధిగారుగాని సి. రాజగోపాలాచారిగారుగాని వర్ణాంతర వివాహములను నిషేధించు ఆచారము లను నమ్మరు. కాబట్టి ఈదినిర్ణయము గావించుకొనుటకు పూర్వము ఆయువతీయువకులిరువురును తమ భావములను కఠినముగా పరీక్షించుకొనవలసినట్లు సూచింపబడెను.

,,కాలక్రమమున పరీక్ష ప్రేమదురూఢమని తేల్చుచో తల్లిదండ్రులు ఆ దంపతుల సంబంధము నామోదించి వారి నాశీర్వదించుటకు నిశ్చయించుకొనిరి. ఈమార్గము సంతోషముతో ఒప్పుకొనబడెను. ఇదకు బహుకాలమైన పిమ్మట యిప్పుడు తల్లిదండ్రులు హృదయపూర్వకముగ తమ ఆశీర్వదనము లొసగినారు.

,,పరిస్థితులు వివాహమును త్వరగా జరుగనీయక చిరకాలము ఆపియుంచెను. అయితే ఇప్పుడు ఉభయ పక్షముల వారునుతలవనితలంపుగా జైళ్లనుండి వదలబడి ఒకచోట చేరుటచే, గాంధిగారును, సి. రాజగోపాలాచారిగారును చిరకాలము నిల్పియుంచబడిన వివాహమును జరిపించుట తమ విధియని దలంచిరి. గాంధిగారు దీర్ఘోపవాసానంతరము తేరుకొనుచు ఇంకను పడక మీదనే యున్నపుడు ఈవివాహము ఎట్లు జరిగెనో, దంపతులకు ఆయనగా లభించు ఆశీర్వచనములు ప్రస్తుత దంపతులకెట్లు లభించెనో పైన చెప్పినదానివలన తెలియగలదు.

,,వివాహమును నేవెంట్ల నెట్లు జరుపవలసినట్లు తమకొకయాని గాంధిగారు సూచించినపుడు, దానిని ఎంతకొద్ది ఆడంబరముతో జరిపిన అంతమంచిది'' అని స్పష్టము జేసిరి. పూనాలో ఆ సమయమున కుండెనివారి నెవరిని గాని పిలువబడలేదని వారు చెప్పిరి. ఇక్కడ్నుండువారు — అనగా స్నేహితులును బంధువులును — మాత్రము చాలును. అవిధముగా వివాహము జూను ౧౬ నాడు జరిగెను. లక్ష్మణశాస్త్రి జోషి (వాయి) గారు పూర్వాచార పరాయణుల ఆక్షేపణలను సరకుచేయక తనవిధియని నమ్మినదానిని నెరవేర్చుటకై పౌరోహిత్యము జేసిరి.

,,వర్ణాంతర వివాహము అస్పృశ్యతా నిర్మూలనోద్యమములో ఒక భాగమని గాని అది వర్ణాంతర వివాహోద్యమమను మరొక యుద్యమముతో చేరినదని గాని ఎవరును తలచకుందురు గాక! ప్రస్తుతము వధూవరులయొక్క తండ్రులు అస్పృశ్యతా నిర్మూలనోద్యమములో ప్రధాన నాయకులు గనుక ఈహెచ్చరిక చేయవలసివచ్చినది. ఈ వివాహమునకా యుద్యమముతో నే సంబంధముగాని లేదు. నేను పైనజెప్పిన సందర్భములే అవిషయమును నిరూపించుచున్నది.

హైదరాబాదు పురపాలక సభ

కొన్నిరోజుల క్రిందట జరిగిన హైదరాబాదు పురపాలక సభలో కొన్ని ముఖ్య విషయములు పరిష్కరింపబడెను. చాలా చర్చ జరిగినపిమ్మట ఆదాయవ్యయముల అంచనాపత్రము ఒప్పుకొనబడెను. ఈ అంచనాసిద్ధము చేయుటకు ఆలస్యమైనయని చర్చింపబడెను. అకౌంట్సు సూపరింటెండెంటు హాజరుకాకపోవుటవలన అని కారణము చెప్పబడెను. ఇంకమీదట అంచనాపత్రము సరియైన కాలమునకు తయారుచేసి పెట్టవలసినదిగ సూపరింటెండెంటుకు హెచ్చరిక చేయవలసినట్లు తీర్మానింపబడెను. ఇటులోగా నిలవయున్న లెక్కలను పూర్తిచేయుటకై నెలకు రూ ౧౨౫ లు రూ ౫౦ లు రూ ౫౦ లు జీతములుగల మూడుఉద్యోగముల నేర్పరుచుటకు అనుమతి యొసగబడెను. కాచిగూడ వైద్యాలయమునకు రూ ౪౭౫౦ లు మంజూరు చేయబడెను. ఏసంవత్సరములోనైనను (బ్రిటిషిండియాలోగాని ఇతర రాష్ట్ర)ములోగాని సభాయువారిచే పన్ను వసూలుచేయబడిన మోటారుబండ్లపై అట్టి పన్ను మరల హైదరాబాదులో వసూలుచేయరాదను సూచనను కొత్వాలుసాహెబ్ గారు ప్రతిపాదించిరి. హైదరాబాదులో పన్ను వసూలుచేయబడిన మోటారు బండ్ల విషయమున అట్టి అభిమానము తక్కినచోట్ల చూపబడవలయునను షరతుతో దీనిని కమిటీవారిచే ఆమోదింపబడెను. సఫాయివారికొలువులో చేరదలచువారు తమకొరకు తమపనికి తగియున్న చాలను విషయమున నవాబ్ ఆసఫ్ నవాజ్‌జంగు బహద్దరుగారివద్ద పరీక్షపొందవలెనని కూడ కమిటీ తీర్మానించెను.

జల్సా మీలాదున్నబీ

తే ౧౬ ది రబ్బీలవల్ ౧౩౪౨ ఫస్లీ ఆదివారమునాడు ౧౦౪ గంటలకు హైదరాబాదు పత్తర్‌గట్టిలో అల్లాజామాల్వీ అహమ్మద్ ఖైరుద్దీను సాహెబ్ ఖిబ్లాగారి నబీఖానాలో జరుపబడిన జల్సాకు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు హాజరైరి. అల్లాజామాల్వీ అహ్మదు ఖైరుద్దీనుసాహెబుఖిబ్లా, జనాబ్ నబీఖానాగారు "మహమ్మదును వసరించుట" అనువిషయమునుగూర్చి బోధించిరి. చాలామంది హాజరయ్యుండిరి. బోధ ముగియగనే జాల్వీగారు ప్రభువుగారికి చేవ్రాత ఖురానును సమర్పించిరి. ప్రభువుగారు ౧౨ గంటలకు వెళ్లిపోయిరి.

రాకపోకలు, ఉద్యోగములు

జిల్లామున్సిఫ్ అయిన డేనియల్ చెల్లప్ప బి. ఏ. బి. ఎల్ గారు వంథరము సబ్‌జడ్జిగా మార్చబడిరి. అందుకై వారి కోర్టువద్ద ఆనంద భవనములో జూను ౨౮ వ తారీకు సాయంకాలము ౫ గంటలకు సికింద్రాబాదు బార్ అసోసియేషనువారు సత్కరించెదరు.

జూను ౨౧ వ తేది సాయంకాలము దివాన్ బహద్దర్ యస్. అరవముదయ్యంగారు బి. ఏ. బి. ఎల్. యం. బి. ఇ. గారు మద్రాసునుండి విచ్చేసిరి.

నవాబ్ మెయినుద్దౌలాగారి కుమారుడగు నవాబ్ జహీరుద్దీన్ ఖానుగారితో కలిసి మ. ఘ. వ. నిజాం ప్రభుత్వపు బాలభటసంఘము (బాయ్స్‌స్కౌట్సు) యొక్క డైరెక్టరు అగు యస్. యం. హాదిగారు ఇంగ్లాండుకు వెళ్లినారు. వారి స్థానములో అలీయూసఫ్జాగారు పనిచేసెదరు.

నగరాభివృద్ధి కార్యప్రారంభము

నగరములో యిరుకుగానున్న చోట్ల ప్లేగు రాకుండ పరిశుద్ధిచేయు కార్యములో మొదటి భాగమున్ను "గార్డన్ నగరము"న్ను జూను ౨౫ వ తేదినాడు ఆనరబిల్ రెసిడెంటుగారి కార్యదర్శియగు మేజర్ జి. టి. ఫిషరు గారిచే అనేకమంది స్త్రీపురుషులయెదుట ప్రారంభింపబడెను. ఫిషరుగారు నగరముయొక్క క్రిక్కిరిసిన భాగముకుంటా మహబూబు కోఠీజామకొని అలెగ్జాండ్రావరకు బన్సీలాల్ పేట కొలిమిప్రక్కపోవు క్రొత్తరోడ్డు జేమ్సువీధితో కలియుచోట స్థాపనచేసిరి. వచ్చిన పెద్దమనుష్యులకుగాను ఒకషామియానా ఏర్పరుపబడెను. వారికి అల్పాహారము ఈయబడెను. దివాన్ బహదూర్ బి. వి. పద్మారావుగారు ఈక్రొత్త స్కీముయొక్క పూర్వాపరములను తెల్పిరి. ఒంటిగంటకు ఉత్సవము ముగిసెను.

రెసిడెంటుగారి ప్రయాణ సన్నాహము

ఆనరబిల్ రెసిడెంటు కీస్‌దొరగారు వెళ్లిపోవుచున్నందువలన వారిని గౌరవించుటకై వారిమిత్రులు జూను ౩౦ వ తేది సాయంకాలము ౪౪ గంటలకు సికింద్రాబాదులోని కీస్ బాలికా పాఠశాలలో గూడెదరు.

రెసిడెంటుగారు జూలై ౧ వ తేది సాయంకాలము ౪-౨౫ గంటలకు సికింద్రాబాదులో రైలెక్కెదరు. హైద్రాబాదు, బేగంపేట స్టేషన్లలో మిత్రుల సెలవు గైకొందురు.

మ. ఘ. వ. నిజాం సంస్థానపురైల్వే
ప్రకటన

ఇప్పుడు నెం ౧౪ రు దిగువబండికిని నెం ౧౩రు ఎగువబండికిని తగిలింపబడి, కాజీపేటలో (గాండుట్రంకు యక్స్‌ప్రెసుతో చేర్చబడి హైదరాబాదు—బిజి (నాంపల్లి) స్టేషనుకును మదరాసు స్టేషనుకును మధ్య మూడుతరగతుల (మొదటి, రెండవ, మూడవ తరగతుల) ఏర్పాట్లుగల బోగీ పెట్టెయొకటి నడుచుచున్నదిగదా! అది ౧౯౩౩ జూలై ౧వ తేది శనివారమునుండి రద్దుచేయబడును. అయితే యిప్పుడు నెం ౧ రు ఎగువబండికిని నెం ౨ రు దిగువ బండికి తగిలింపబడి, బెజవాడవద్ద కలకత్తా మదరాసు టపాబండ్ల (మేయిలు) తో చేర్చబడి హైదరాబాదు పెద్దరైలు స్టేషనుకును మదరాసుకును మధ్య ఎక్కడను మార్చబడక నడుచు పెట్టెమాత్రము ౧౯౩౩ జూలై, ఆగస్టు నెలలలో ఇప్పటివలెనే నడుచుచుండగలదు. హైదరాబాదు పెద్దరైలు స్టేషనును, సికింద్రాబాదు స్టేషనును ప్రతివారములోను బుధ శనివారములనాడు ఉదయపు పూటను మదరాసును ప్రతి వారములో సోమ గురువారములనాడు రాత్రిపూటను వదలిపెట్టి ప్రయాణముచేయు త్రూసర్వీసు పెట్టెలో ౧, ౨, ౩ తరగతులు ఉండును. తక్కిన రోజులలో మూడవ తరగతి ప్రయాణీకులకు మాత్రమే ఏర్పాటుండును.

హైదరాబాదునుండి మదరాసుకు వారమునకు రెండురోజులు మాత్రమే మధ్యలో పెట్టె మారకుండ ప్రయాణము చేయ వీలగునని మొదటి రెండవ తరగతుల ప్రయాణీకులు ముఖ్యముగా గమనింపవలెను. ౧౯౩౩ జూలై ౧ తేదినుండి ఈ విధముగ తగ్గించబోవుటకు కారణమేమనగా, యింతవరకు అటువంటి త్రూసర్వీసుపెట్టెల నుపయోగించువారు తగినంత మంది లేకపోవుటయేయని తెలుపబడుచున్నది. మరల అభివృద్ధి కనబడనిచో జూలై ౧ వ తేదినుండి ఏర్పాటు చేయబడబోవు సర్వీసు కూడ ౧౯౩౩ ఆగస్టు ౩౧ వ తేది తర్వాత తీసివేయబడును.

(ఆజ్ఞచేత)

సికందారాబాదు,
జూను ౨౬, ౧౯౩౩

ఎచ్. ఇ. విలియంస్, చీఫ్‌ట్రాఫిక్ సూపరింటెండెంట్ & చీఫ్ కమర్షియల్ మేనేజర్.

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ జ్యేష్ఠ శు॥ ౫
బుధవారము

భావల్పూరునవాబుగారిగొప్పబుద్ధి

రాజ్యలక్ష్మికి ప్రజానురాగమే మూలమను రాజనీతియొక్క మూలసత్యము పలుమారులు నిరూపింపబడినది; యింకను నిరూపింపబడుచున్నది. ప్రజాభిప్రాయమును ఉపేక్షించి ప్రభువు చిరకాలము రాజ్యమును పరిపాలింపజాలడు. శ్రీరాముడు రాజ్యమేలునప్పుడు తనను గూర్చి ప్రజలేమనుకొనుచుండిరో తెలిసికొనుటకు చారులను నియమించియుండినట్లు మనము విందుము. కొన్నినెలలు రావణునింటనుండిన సీతను గ్రహించినందుకు రాముని గూర్చి ఒక చాకలిచే దూషింపబడినట్లు చారుడొకడు శ్రీరామునికి తెలుపగనే శ్రీరాముడు సీతను పరిత్యజించినట్లును మనము గ్రంథములందు జూచుచున్నాము. సీతయందు తప్పేమియు లేదని తెలిసియు రాముడు ప్రజానురంజనము ప్రభువునకు ప్రథమవిధియని అట్లు చేసెను. ఈకాలమందును ప్రభువులు గూఢచారులను నియోగించుచున్నారు. అయితే ఉద్దేశ్యము వేరు. పరిపాలనము విమర్శించువారిని ధర్మదూరమైన శిక్షలతోనైన భయపెట్టి లొంగదీయుటయే ఉద్దేశ్యము.

ఈ ప్రయత్నము చిరకాలము కొనసాగజాలదు. కొంతకాలము మాత్రము సాగవచ్చును. అభిప్రాయములన్ని శక్తిస్వరూపములుగదా! ప్రజలయొక్క న్యాయ్యమైన కోరికలను ప్రభువు తీర్పనందున వారి హృదయావేశము బలమునుగొలది వారిలో ఆందోళన అధికమై తుదకది భయంకరమగు ఉపద్రవకరమను రూపమును దాల్చగలదు. అను సత్యమునకు మానవ చరిత్రయంతయు నిదర్శనములు గలవు. ప్రజలక్షేమమును మరచి ప్రభువు నిరంకుశాధికారమును చెలాయించుచుండు సమయములందు యూరోపుఖండములో ప్రజాపాలన స్థాపనకై మహోద్యమములు బయలుదేరి అనేకస్థలములలో విప్లవముకూడ జరిగినది! ఇది గ్రహించిన విదేశీయులగు ప్రభువులు ప్రజలను ప్రకనిపెట్టుము వర్తించెదరు. బరోడా, మైసూరు సంస్థానము లిందుకు తార్కాణము. అక్కడప్రజలు ప్రభువునందు తీవ్రతరమైన ద్వేషమునువహించుటకు కారణములు ప్రజలు మేల్కొనుకొలదిక్షీణించుచున్నవి. ప్రజాప్రతినిధులతో ఏర్పరుపబడిన శాసనసభలు అచట ప్రభువులచే ప్రజలకు ప్రసాదింపబడినవి. అట్టి ఏర్పాట్లులేని అల్వారుకాశ్మీరములలో ఎంత ఆందోళనము ప్రతిఘటనము జరుగుచున్నదో పత్రికలు తెలుపుచునే యున్నవి.

ప్రస్తుతము చెప్పవచ్చినది భావల్పూరు సంస్థానవిషయము. ఈ సంస్థానమునకు ప్రభువు నవాబుగారు. ఈమధ్య యచటి హిందువులు తమకు న్యాయము జరుగుచుండుట లేదను సంతృప్తితో కొంతయాందోళన గావించినట్లును, మొదట ప్రభుత్వమువారు దానిని కఠినముగా బలప్రయోగముచే అణచివేయుటకు యత్నించినట్లును తెలుపబడినది. స్త్రీలుకూడ ఈ యాందోళనలో పాల్గొని లాఠీదెబ్బలకు గురికాగా ప్రజల ఆవేశము తగ్గుటకు బదులు మరింత అధికముకానున్నట్లుగూడ సూచనలు గన్పట్టెను. తుదకుప్రభువుగారు హిందువుల అసంతృప్తికారణములను తీసివేయుటకై ఒక ఫర్మానును జారీచేసిరి. ఆఫర్మాను మూలమున ఆందోళన సందర్భమున అరెస్టుచేయబడిన ఖైదీలందరు విముక్తులచేయబడిరి. హిందూనాయకులను విడిపించుటకు నవాబుగారు స్వయముగా చెఱసాలకు వచ్చినట్లును విడుదలమైన పిమ్మట ఆనాయకులతో నవాబుగారు కరస్పర్శనము జేసి యిష్టాగోష్ఠి సల్పినట్లును అసోసియేటెడు ప్రెస్సువార్త తెల్పుచున్నది. అంతేగాక ఫర్మానువల్ల భావల్పూరు మునిసిపాలిటీకి ఎన్నికలేర్పాటుచేయబడెను; స్థానిక న్యాయవాదమండలి ఏర్పరుపబడెను; హిందూమంత్రిని నియమించు విషయము ఆలోచింపబడుననికూడనచ్చచెప్పబడెను; ఇప్పటి కౌలనియమము ముగిసిన పిమ్మట గుత్తలు విరమింపబడునట్లు ఏర్పాటు చేయబడెను. ఈ విధముగ అసంతృప్తులను తృప్తులజేసినందువలన యిప్పుడు భావల్పూరులో శాంతి యేర్పడినట్లు తెలియుచున్నది. మాకు ఆందోళన వివరములు తెలియకుండుటచే నవాబుగారి ఫర్మానా ఎంతవరకు ఆందోళనము లేకుండ చేయగలదని మేము విమర్శించజాలము. అయినను ఇట్లుండగా ప్రజారాజ్యమునకు సాగింపక అసంతృప్తి హేతువులగు న్యాయ్యమైనట్టి కోరికలను తీర్ప యత్నించుటచే నవాబుగారు వివేకము జూపిరని నిస్సందేహముగ చెప్పవచ్చును.

గోకినేపల్లి గ్రంథాలయము

తహస్సీలుదారుగారి జవాబు

ఆంధ్రజన కేంద్రసంఘమువారు ఖమ్మము తాలూకా తహస్సీలుదారుగారికి వ్రాసిన మురాసిలా జవాబులో వచ్చిన జవాబును తెలుగులో ప్రకటించుటకై మా కార్యస్థానమున కంపియున్నారు; అది క్రింద వ్రాయబడియున్నది:-

మురాసిలా ఆజానబ్ తహస్సీలు తాలూకే ఖమ్మము, జిల్లే వరంగల్: తా॥ ౧౭ అమర్దాదు

నిషాన్ (౨౪౭౦) ది ౧౩౪౮ ఫ.
నిషాని మిసలు ౭౬/రా. సనా ౪౭ ఫ.

మొకద్దమ
గోకినేపల్లిలో గ్రంథాలయ
స్థాపనము:

ఆంధ్రజన కేంద్రసంఘ కార్యదర్శిగారికి:—
ఆయ్యా,

మీరువ్రాసిన మురాసిలా నిషాన్ ౧౫౦ తా॥ ౧ అమర్దాదు ౧౩౪౮ ఫ. కి జవాబుగా పైమొకద్దమాలో వ్రాయునదేమనగా, ఈ తాలూకాలోని గోకినేపల్లి యను గ్రామములో నొక గ్రంథాలయము తెరువబడినదను సంగతి ఆగ్రామపు పోలీసుపటేలు మాకు వ్రాసియుండెను. అందుపైన ఉద్దేశములను తెలిసికొనుటకై గ్రంథాలయముయొక్క మెంబర్లను పిలిపించి వారికి గ్రంథాలయము స్థాపించుటలో ప్రత్యేకమగు ఉద్దేశములు లేనందున మరల ఎట్టికార్యవాయియు చేయలేదు. కాని తర్వాత గ్రంథాలయ స్థాపకులు స్వంతపనులున్న కారణమున ఈ గ్రంథాలయమును ఎత్తివేసినట్లు ఇత్తిలా ఇచ్చినారు. సారాంశమేమనగా ఇప్పుడీవిషయములో ఏకార్యవాయియు జరుగుటలేదు.

ని. తహస్సీలుదారు దస్కత్

సవరణ

మేము ప్రకటించిన ౧౭ వ లఘుపుస్తకము (గష్తీనిషాన్ ౫౩ యొక్క వివరణము) లో రెండవపుటయందు, ౨౦ పంక్తిలో "చేయువారికి" అనుమాటల తరువాత "ఇట్టిసభకుసర్కారుఅనుమతి అంగీకారము అవసరమునియు, అనుమాటలు ఉండవలసియుండెను. పొరపాటువల్లనో ఎగిరిపోయినవి. కనుక చదువరుల యుపయోగార్థమై ప్రకటింపబడినది.

ఈపొరపాటును మాకు మహోపకారముచేసిన నిజాము ప్రభుత్వమువారి హోంసెక్రెటరీవారు చూపియున్నారు. అందునకు ప్రభుత్వమువారికి వందనము లర్పింపబడుచున్నవి:

కేంద్రసంఘ కార్యాలయము
ఆంధ్ర[illegible],
౨౧-౫-౧౩౪౮ ఫ.

సు. ప్రతాపరెడ్డి
మా. హనుమంతరావు

షరీఫ్‌దర్గాయజమానికి ఉద్వాసన

గుల్బర్గా షరీఫ్‌దర్గాలో ప్రసిద్ధ ముసల్మానుమతాధిపు యను [illegible] గొప్పసమాధిగలదు. ఆదర్గాయొక్క యజమానియగు సజ్జాదనషీను హ. ఘు. వ. నిజాముగారిచే [illegible] యొకసారి [illegible] పదవినుండి తొలగింపబడెను. సజ్జాద నషీనుయొక్క [illegible] ఆ వేసవి [illegible] నవాబు [illegible] యనియు. ప్రభుత్వమువారికి సజ్జాదగారి సొంతవిషయములతో జోక్యము లేదన్నను సంస్థానమందలి ప్రజలను సక్రమముగా పాలింపబడువిషయమున జవాబు చెప్పవలెనని యనుకొనుటచే ప్రభుత్వమువారు సజ్జాదగారు తన వర్తనను సంస్కరించుకొనని పక్షమున [illegible] ఫర్మానులో హ. ఘు. వ. నిజాముగారు [illegible] పదవినుండి [illegible] చేయబడెను. అయినను [illegible] ప్రభుత్వమువారి [illegible] ఘ. వ. నిజాం ప్రభువుగారు ఫర్మాను ప్రకటించిరి. సజ్జాద ప్రభుత్వమువారి [illegible] సజ్జాద [illegible] ఉద్యోగము [illegible] ప్రభుత్వమువారు [illegible] తొలగించబడెనని ఫర్మానులో ఉత్తరువు చేయబడెను.

"[illegible]"

పాములతో పొడిపించిపొడిచి చంపుట

కొన్నిరోజుల క్రిందట ఒక సాతానివానిని పాములతో పొడిపించి చంపినట్లు గనునాథపల్లినుండి హనుమకొండలోని "[illegible]" పత్రికకు వ్రాసినట్లు వ్రాయబడుచున్నది. ఆసాతాని పెండ్లియైన ఒక సాతాని స్త్రీతో వ్యభిచరించినట్లును చెప్పబడుచున్నది

మితపాన సంఘమువారి బహిరంగ సభ

ఈనెల ౨౨ వ తేది సాయంకాలము టివోలి టాకీస్ గృహములో ఆనరబిల్ రెసిడెంట్ కీస్ దొరగారి అధ్యక్షత్వమున సికింద్రాబాదు మితపాన సంఘమువారు బహిరంగసభను నిర్వహించిరి. హాలంతయు ఉత్సుకులగు స్త్రీ పురుషులతోను విద్యార్థులతోను నిండియుండెను. అనారోగ్యమైన చోట్లలో నివసించు బీదవారి పరిస్థితులును బన్సీలాల్ పేటలో వారికై నిర్మింపబడిన నూతనయిండ్లును ఫిలిములో చూపబడెను. రెసిడెంటుగారు రవరెండు యస్. సి. శామెటు దొరగారిచే వేదికపైకి ఆహ్వానింపబడిరి. రెసిడెంటుగారు సభవారికి భారతక్రైస్తవ మహిళా మితపాన సంఘమునకు చెందిన జె. ఇ. కోప్లెండమ్మ యం. ఏ. గారిని పరిచయముచేసిరి. ఆమె రాజపుత్ర స్థానమునుండి వచ్చెను. ఉపన్యాసములో క్రింది విషయములు తెలుపబడెను.

కోప్లెండమ్మగారి ఉపన్యాసము

ఇటువంటి సమాజములో ఉపన్యాసమిచ్చు అదృష్టము లభించినందుకు నాకు సంతోషమైనది. నేను క్రైస్తవ మహిళా మితపాన సంఘపక్షమున భారతదేశములో సంచారముచేయుచున్నాను. మితపానసంఘమువారు క్రియచేయు చేయుపనిని దర్శించిన నాకు సంతసమైనది. ఇచ్చట ప్రారంభింపబడిన క్రొత్త ఏర్పాటగు నగరాభివృద్ధిని ఇండియాలోను బ్రిటనులోను ఆ నేనులు గమనించుచున్నారు. ఇక్కడకూడ యితరులు దానిని మెలకువతో చూచుచున్నారు. ఈ సంఘముయొక్క ఉత్సాహము ఇండియాలో మితపానోద్యమ వ్యాప్తికి గొప్ప సహాయమై ఈదేశమును యిప్పటి అవస్థనుండి ఉద్ధరింపగలదు.

విశేషముగా [illegible] తక్కువ కులములవారును ఈమాదక పదార్థముల నిత్యసేవనకు అలవడియున్నారు. ఈతక్కువ కులములవారు దానికలవాటుపడియున్నట్లు జనులెరుగుచున్నారు. బొంబాయిలోను ఉత్తరమందును యంత్రశాలలో పనిచేయు కార్మికులకు ఈయభ్యాసము గలదు; దక్షిణములో తెనుగాంధ్రమున తక్కువ కులములకును గలదు. కావున వారికి ఈచెడు అలవాటును మాన్పించుటకు మనము యత్నింపవలసి యున్నది.

ఇంకొక తక్కువ విద్యార్థులు మద్యమును అలవాటుచేసికొనకుండుట మనము చూచుచున్నాము. మనలో చాలమంది చెప్పుకొన్న నాకు వారిని అమ్ముటగూడ మనము చూచుచున్నాము. వారు దానిని పెండ్లిండ్లలోను టీపార్టీలలోను ఉపయోగించుచున్నారు. ఉత్తరములో కొన్ని విందులలో మద్యమును త్రాగమని చెప్పినవారు [illegible]. (అంతట ఉపన్యాసకురాలు దక్షిణయిండియాలోను ఉత్తర యిండియాలోను ఈయాచారము ప్రబలముగా నున్నచోట్లను కొన్నింటిని పేర్కొనెను.) [illegible] తెలియును. కొద్దిగా త్రాగినను [illegible] మే. తప్పు.

ఈమద్య పదార్థ విక్రయములవలన యిండియాలో గొప్ప రూపాయలు సంపాదింపబడినవి. వాటిలో అనేకులు దేశీయ మద్యములవలన లభించినవి. మదరాసు అధ్యక్షములో మూడవపాలు యక్సైజు ఆదాయము. బెంగాలులో మద్య విక్రయముచేయు దొరతనము తన [illegible] ఆదాయమువలన రూ ౧౦౦౦౦౦ వచ్చుచుండెనట్లు [illegible]. ఇండియాలో ప్రతిమనుష్యునికి సరాసరి నెలకు ఆదాయము [illegible] రూపాయలగును అందులో మూడవవంతు భాగము మద్యములకై ఖర్చుచేయబడుచున్నది. రోగములనుగూడ మద్యపదార్థము [illegible] యిప్పుడు అమెరికా దేశీయులును యూరోపీయులును తలంచుచున్నారు. [illegible] కొంచెమునప్పుడు యిచ్చినప్పుడు [illegible] మంచిఫలితములు కనబడెను. ఆమెనులో జ్వరవైద్యశాలలో [illegible] మానివేయబడినది (అంతట అమ్మగారు క్రికెట్టు ఆటగాండ్రలాగు జాక్ హాబ్సు గారును, విమాన యానములో నేర్పరియగు [illegible] గొప్పహోటేలులో గెల్చిన తరువాత [illegible] చెప్పినవి రెండువిధములు [illegible] నిరాకరించిన సందర్భములను తెలిపిరి.) అల్కహాలు కొద్దియైనను ఎక్కువైననువిషమే. పరివారుకు ఈయభ్యాసమునుమాని దానినిగ్రహించుకొనునట్లు [illegible] చున్నారు.

స్కాట్లండు జనులకు ఇండియా విషయములలో ఉత్సాహమెక్కువ. క్రొత్తగా నాకు నమ్మకమేర్పడినది. క్రైస్తవ మహిళా మితపాన సంఘమునకు ఇండియాలో సుమారు ౧౫౦ శాఖలున్నవి. [illegible] ప్రపంచములో సంతటను శాఖలున్నవి. [illegible] అనుకూలము [illegible] "సహకారము"—వీటికై పనిచేయుచున్నారు. ఇండియాలో అంతటను అమితపానముతో పోరాడుటకు [illegible] సంఘము యిదియొకటియే. ఈసంఘము అందరికి సహాయముచేయును అందరివలన సహాయమును పొందును. సికింద్రాబాదు సంఘమునకు అందరు తోడ్పడి, తక్కువకులములవారి నుద్ధరించుటకై దానిని వ్యాపింప చేయగలరు.

మద్యపాన విషయమున ప్రజలకు ప్రబోధము చేయవలెను. ఆరోగ్యరక్షణలో ఆప్రబోధమును అమెరికా దేశీయులు అభివృద్ధి చేసిరి. అందువలన వారు [illegible]. ఈఅలవాటును నిర్మూలించుటకు మనము ఏదో ఒక ఉపాయము వెదకవలెను. ఈ దోషములను గూర్చియు, ఈ దోష ఫలితములను గూర్చియు ప్రజలను బోధింపుడు. అల్కహాలుయొక్క వాస్తవ ప్రకృతిని వారికి చెప్పినచో వారు కొంతగానైన దానిని తీసికొనుట మానెదరు. బాలురకుగూడ ఆదోషము తెలిసి దానికి దూరముగా తొలగియుండునట్లు వారికి బోధింపుడు. బళ్లలో మితపానము గూర్చి, తెలుగులో వ్రాసిన పుస్తకములు, కరపత్రములు మొదలగువానిద్వారా బోధింపుడు. పుస్తకములు, కరపత్రములు మొదలగువానిద్వారా బోధింపుడు. ఈ పుస్తకములను జాగ్రతగాను ఆలోచనతోను పంచిపెట్టెడు పక్షమున మంచిఫలము కలుగవచ్చును, విద్యార్థులకు [illegible] ముఖ్యముగాను, వినోదములను సినిమా, యాజిటేషను సహాయములతోను మితపానము బోధింపవలెను. శాసనసభలో ఆవిషయమును ఒత్తిడిచేయవలెను.

నేను చెప్పినదానికి సరేయన్నంత మాత్రాన ప్రయోజనములేదు. మద్యపానాభ్యాసమును నిర్మూలింపవలెను. (అంతట ఆమె [illegible] జపనీయుని టోకియోలో [illegible] కష్టపడుచున్నవారికై ఆత్మత్యాగము జేయుటను పేర్కొని అందరును మద్యపాన దురభ్యాసమునకు లోబడినవారికై ఆత్మత్యాగము జేయవలసినదిగ కోరెను.

కోప్లెండమ్మ ఉపన్యాసము ముగిసిన పిమ్మట సికింద్రాబాదు మితపాన సంఘముయొక్క గౌరవకార్యదర్శి యగు వి. సి. పాల్ దొరగారు నివేదికను చదివిరి.

నివేదిక

సర్ టెరెన్సుకీస్ దొరగారూ, అయ్యలారా, అమ్మలారా,—ఈసాయంత్రము మీరిచట హాజరై మీ ఉత్సాహమును చూపి మాకు ఉత్సాహమిచ్చినందుకు మితపాన సంఘపు భ్యూరోపక్షమునను కమిటీపక్షమునను నేను కృతజ్ఞుడను. కొంచెము ఎక్కువతక్కువగా ఒకసంవత్సరముక్రింద ప్రారంభించిన [illegible] సికింద్రాబాదులో మితపాన ప్రచారములో [illegible] సంఘసేవ [illegible]. [illegible] అన్ని కేంద్రములలో [illegible] చేయబడుపనిని ఒకటిగ కలుపుటయును. వాలంటీర్లు చేర్చుటయు, వారు చేయవలసిన పనిని వివరించి వారికి మార్గము చూపుటయును ఉపయోగించునట్లు రీక్రియేషను రూములు సమగ్రమైన సూపరింటెండెంటు ఒకరు లభించుట మా అదృష్టము.

నల్లగుట్టలో రీక్రియేషను రూముల స్థాపనము ౧౯౩౩ ఏప్రిలు ౧౫ వ తేదినాడు ఆనరబిల్ రెసిడెంటుగారిచే చేయబడెను. రాజాబహద్దర్ సర్ బన్సీలాల్ గారి పుత్రులగు పన్నాలాల్ గారును గోవర్ధనలాల్ గారును ఆ ఉదార [illegible] గోవర్ధనలాల్ రీక్రియేషను రూము అని పేరుపెట్టబడినది. కట్టడము ముగియవచ్చుచున్నది. [illegible] నివాసము [illegible] కట్టబడెను. మా అదృష్టము [illegible] గమునకు రూ ౧౫౦౦ లను మంజూరుచేసినారు. నేను తెలుపవలసి [illegible] ఒకజమ్ము [illegible] రూ ౧౦౦౦౦ లను యిచ్చినది. కంటోన్మెంటువారు [illegible] కావలసిన భూమిని [illegible] చ్చినారు. దానినంతటిని [illegible] ప్రహరీ కట్టబడెను. అందులో ౭ గదులు కట్టబడినవి. వాటిలో [illegible] మందికి [illegible]. అక్కడ [illegible] కట్టడమంతయు పూర్తియగును. అంతలోను ౫౦ మందిపట్టును. రెజిమెంటల్ బజారులో ఒక రీక్రియేషను కేంద్రమును స్థాపించుటకు అందులో కొంతడబ్బు వ్యయమైనది ఎప్పుడును మనకు చోటిచ్చినవారు [illegible] కంటోన్మెంటు అధికారులకు వందనము అర్పించెదము.

ప్రతి ఉదయము పనికిపోవు స్త్రీలు [illegible] పిల్లలను నిలపెట్టుటకు [illegible] స్నానముచేయించి అలంకరించి కేంద్రస్థలములకు తెత్తురు. అవసరమైనచో [illegible] వారికి పరిశుభ్రమైన గుడ్డలీయబడుచున్నవి. కార్యక్రమములో కిండర్గార్టెను పాటలు, కథలు, బంతివిసరుట, [illegible] ఇతరమైన అంశములు. [illegible] కిండర్గార్టెను క్లాసులనుండి [illegible] బాలుర [illegible] పంపబడుదురు.

వివిధ స్థానములలోని రీక్రియేషను [illegible] శ్రీ. యం. పి. వి. గారును [illegible] సాంఘికసేవ చేయు [illegible] మపరిశుద్ధిని చక్కగా గమనించుచున్నారు. అందులో క్రమమైన ఆటలు ముఖ్యమైన భాగముగ చేర్చబడినవి. సాధ్యమైనప్పుడెల్ల ప్రచారకులు పెద్దవారితో ఆరోగ్యమును గూర్చి ముచ్చటించుచున్నారు. పూర్వాచారపరాయణులగు పెద్దవారు బాలురక్షణమును కాపాడు విషయమున తమ బాధ్యతను గుర్తింపగల్గుటకై వారికి ఎక్కువ ప్రాముఖ్యమియ్యవలసియున్నదని తలంచుచున్నాము, వాలంటీర్ల ఆదర్శము [illegible] కొందరిని పరిశుద్ధికై ప్రచారముచేయ ప్రేరేపించినది. వారము [illegible] స్త్రీలు స్త్రీసభలను జరుపుచున్నారు. అప్పుడు స్త్రీలకు ఆరోగ్యము, పరిశుద్ధి, గృహనిర్వాహకత్వము, శిశురక్షణము అనువిషయముల గూర్చి బోధచేయబడును. ఉత్సాహముకొరకై యింటిలో ఆటలు, అప్పుడప్పుడు వంట చేయుట జరుగును, కాలక్షేపమునకై [illegible] హరికథలు, భజనలు, సినిమా, యాజిటేషను ఉపన్యాసములు, సాధ్యమైనప్పుడెల్ల ఏర్పాటు చేయబడును, ప్రతివారము వివిధ సీమలలో భజనసంఘములు [illegible] రంగులబొమ్మల పటములతోను మితపానమునుగూర్చిన పాటలతోను, ఉపన్యాసముల నిచ్చుచున్నారు. చదువగలవారికి మితపానమును గూర్చి కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

పగలు పనిచేయువారి కొరకై ప్రతి కేంద్రమందును రాత్రిపాఠశాలలు నిర్వహింపబడుచున్నవి. సరాసరి లెక్కింప [illegible] మంది హాజరు. చదువుటకు వచ్చువారిలో అందరికంటె ఎక్కువ వయస్సు [illegible] ఏండ్లు. అన్నిటికంటె తక్కువ వయస్సు [illegible] యేండ్లు"

(నివేదిక పూర్తియైనపిమ్మట కమిటీ చేయు పనులకు సహాయమైనవారికి ఈగొప్ప సాంఘిక సేవోద్యమమునకు ఒకటికి మూలకారకులగు రెసిడెంటు కీస్ దొరగారికిని కృతజ్ఞతా వందనము లర్పింపబడెను. కీస్ దొరగారి గుణములు ప్రశంసింపబడుచుండ శ్రోతలు కరతాళములతో తమ ఆమోదమును మాటిమాటికి తెల్పుచుండిరి.

అంతట రెసిడెంటుగారు ఉపన్యాస మిచ్చుటకు లేవగా ఉత్సాహ ప్రేరితమైన కరతాళ ధ్వనులు చెలరేగెను.

కీస్ దొరగారి ఉపన్యాసము

"మితపానమునుగూర్చి చర్చించుటకై మనము మొదట కూడినప్పుడు సంస్థానాధికారులు మనపనిని ఏవిధముగ జూచెదరోనని కొందరికి [illegible]. సంస్థానాధికారులు యిప్పుడు తోడ్పడగలరు."

దొరగారు అంతట మొదటి అయిదేండ్లలో సికింద్రాబాదు లెక్కలను తెల్పి మద్యపాన దురాచారమును పోగొట్టుటకు అబ్కారీవారుగూడ గిరాకీల సంఖ్యను తగ్గించి [illegible] తోడ్పడిరి. సికింద్రాబాదులో గిరాకీలు [illegible] నుండి [illegible] కి తగ్గెను. యక్సైజు [illegible] సారాయి అమ్మకము తగ్గెను. అయినను [illegible] లో [illegible] గ్యాలన్లు అమ్మబడెను. అనగా, [illegible] గ్యాలన్ల సారాయి త్రాగబడెను.

ప్రతిరోజు పనిచేయువారు ఎక్కువమంది ఎక్కువగా త్రాగుచున్నారు. వారి ఆదాయములో సూటికి [illegible] వంతు [illegible] మిగులుచున్నది. బీదలగు స్త్రీలు త్రాగుడును ప్రోత్సహించు తల్లులను మనము [illegible] చేయవలెను. [illegible] మద్యమునిచ్చుటయేగాక బిడ్డలుగూడ కొద్దిగా త్రాగునట్లు బలవంత పెట్టుచున్నారు.

ఈసమస్యను పరిష్కరించుటకు మంచి ఉపాయము వారితోగూడ పనిచేసి వారికి త్రాగుడువలని దోషములను బోధించుటయే. బన్సీలాల్ పేట పల్లెలో అనారోగ్యకరమైన చోట్లలో నుండువారికి తక్కువ కిరాయికై శ్రేష్ఠమైన యిండ్లు యియ్యబడును. [illegible] కొంతకాలము దానిని కట్టబడకయుండినను, కట్టడము పూర్తియైనపిమ్మట [illegible] ఫలితము యితరులకు ప్రబోధము చేయుటకు గుర్తుగా నుండుననే నమ్మకముతో [illegible] రెసిడెంటు దొరగారు తమ యుపన్యాసమును పూర్తిగావించిరి.

రవరెండు యస్. సి. శామెట్ గారు కోప్లెండమ్మకు కృతజ్ఞతను ఉపపాదింపగా అందరు ఆమోదించిరి. యిప్పుడు కట్టబడుచున్న బన్సీలాల్ పేటయొక్క సినిమా పటము చూపబడినపిమ్మట రెసిడెంటుగారు టాకీస్ గృహమును వదలిపోయిరి.

క్రొత్త రెసిడెంటుగారికి దర్బారు

సర్ టెరెన్సుగారి స్థానమున రాబోవు క్రొత్త రెసిడెంటుగారి గౌరవార్థము మార్చి ౩ వ తేది సాయంకాలము ౪గం ౪౫ నిమిషములకు [illegible] హాల్లో దర్బారు జరుగగలదని తెలియుచున్నది.

దేశీయ సంస్థానములు.

(బొంబాయిక్రానికలు పత్రికనుండి)

హైదరాబాదు వార్తాపత్రికల దుస్థితి

జూను ౨౮ వ తేదివాటి „బొంబాయిక్రానికలు" పత్రికలో క్రానికలు అను పేరతో ఈక్రింది వ్యాసమును వ్రాయుచున్నారు:—

హైదరాబాదీయుడు తన అభిప్రాయములను తెల్పుటకును తనకష్టములను వెల్లడిచేసికొనుటకును మీ పత్రికయే దారిమార్గమని ప్రార్థించుట హైదరాబాదు పరిస్థితులకు ముఖ్యకరమైన వ్యాఖ్యానము. „బొంబాయి క్రానికల్"లో ప్రచురింపబడుచున్న వ్యాసములను పేర్కొనుటకుకూడ ఏస్థానిక పత్రికగాని యింతవరకు సాహసింపలేదు. అవి అటువంటివా వినంతయు తమకేమాత్రము దానితో సంబంధములేనట్లు వదలివేయును. పత్రికానిర్వాహకులకు తమవిధియు బాధ్యతయు తెలియక పోవుటచేగాదు. వారికి రాష్ట్రాభిమానమును ప్రభుభక్తియు లేవనిగాదు. కారణమిది; అవి జీవింపదలచినచో— ఎవరు జీవింపదలచరు?—అవి దీనుల ఆలాపములను వినకూడను అవిచారముమంచిగ నే ఒకఅధ్యాయము తర్వాత మరియొకటి ఆచరింపబడుచుండినను కండ్లుమూసికొని యుండవలయును, చెప్పుటకు ధైర్యము లేనటువంటి భావములు వాటివ్యాదయములలో పొంగిపొరలుచున్నను అవి మౌనము వహింపవలెను.

ఇక్కడిజనులు నిజముగా తమకు సంబంధించిన విషయములను, తమ దినజీవనముగూర్చియు తత్పరిస్థితులనుగూర్చియు తెలుపు విషయములను చదువుటకు కుతూహలురై యున్నారు. అయితే వారికి పంపబడు ప్రధానవ్యాసములు మాంచెస్టరు గురించియు, దక్షిణాఫ్రికాను గురించియు, హాలెండును గురించియు, ఇన్ని మాటలేల, భూమిలో హైదరాబాదు తప్పతక్కిన ప్రతిమంచివాటను గురించియు—ఉండును

దేనెంతిగనుక? వ్యాసములు ప్రచురింపబడిన „క్రానికలు" పత్రిక కొకదానిని కొనుటకై ఆకేసులు రెండురూపాయిలు మొదలు మూడురూపాయలవరకు ఖర్చుపెట్టేరను దాని విబట్టే ఈనగరమందు చదువువచ్చినవారు తమభావములను ఏవిధముగ ఆదిమి పెట్టుకొనుచున్నారో గ్రహింపవచ్చును"

„ఇంతకు ఆవ్యాసములలో నున్నదేమి! క్రొత్తవిషయమేదియు కనిపెట్టబడలేదు ఇంతకుముందు రహస్యమైన దేదియువివరింపబడలేదు హైదరాబాదు ప్రజలకు వింతగానుండునదేదిగాని వ్యాసములలోలేదు అవిషయములు యిచ్చట ప్రతిశిశువునకు తెలియును కొంచెము జ్ఞానమును ఆలోచనయుగల ప్రతి హైదరాబాదీయునికిని తన ఆత్మవశపరిచితమైన చిత్రమునే నేను వ్యాసములలో చిత్రించితిని. అయితే మరిఈకుతూహలమెందుకని ఎవరైనను అడుగవచ్చును.

„హైదరాబాదీయులుకూడ మనుష్యులే. మనుష్యులందరికిని తమ ముఖములను అద్దములలో చూచుకొనవలెననికోరికయుండును. ఆదేవిధముగ మాకును మాభావములను అచ్చులో చూచి సమాధానపడవలెనను కోరికగలదు. స్థానికపత్రికలలో ఆశాంతి మనస్సునకు లభింపదు. అందువలన ఈవిధముగా „బొంబాయి క్రానికలు" కై వెదకబడుట.

„ఈబహిష్కారమును యికనేమాత్రముగాని సహింపజాలమనియు, మాభావములను బైటపెట్టకుండ ఉండజాలమనియు, తమ సంస్థానము ఎట్లుపోయినను నుపేక్షించుచుండజాలమనియు స్థానికపత్రికలన్నియుకలిసి స్పష్టముగా ప్రభుత్వమునకు చెప్పిన పక్షమున కొంతమేలు కలుగవచ్చును.

„ఇట్లనుటచే వార్తాపత్రికలకు శాసననిర్బంధము లేకుండవలయుననిగాదు మరియేమనగా హైదరాబాదు వార్తాపత్రికలకు తక్కిన ఏనాగరికదేశములోగాని పత్రికలకుండు వాక్స్వాతంత్ర్యము, శాసనసైనిక నిర్బంధములును మాత్రమే యుండుట అవసరము.

„వాటిలో ఏదిగాని చుల్కనవునపు తుంటరితనమునకును దిగుచో, శాసనసిద్ధతన్యాయస్థానములలో వాటిపై చర్యగైకొనవచ్చును పోలీసువారుగాని వార్తాలయమువారుగాని మేజిస్ట్రేటుల కృత్యములను మీద వేసికొనకుండునట్లుగాక. ఇదిఏమి యెక్కువఅడుగుటా?

„రహాబరిదక్కను", „మషీరు", „సుబెదకను" „ముషీరు" అనిధముగ చేయుటేమి, తక్కిన పత్రికలును అదే మార్గము ననుసరించును

ఈవిధముగ చేయుటవలన ప్రభుత్వమువారి సహాయము వారికి లభించదేమి, ఆకారణమున ప్రజలు ఎక్కువగుండునప్పుడు కలుగు కొనియు లేదా అంతరమైనచో చందాలు కొక్కువగా నిచ్చియు తీర్చగలరని నేను నిస్సందేహముగ చెప్పగలను. ఇప్పటి రహస్యపద్ధతిని వదలిపెట్టినచో ప్రతిపత్రికయు లాభముండగలదని నేను నమ్మకముగా చెప్పగలను — ఇన్నిసంవత్సరములు అవి వ్రాయుచూ అప్పుడు అభివృద్ధినివృద్ధిగా తోచింపగల్గిన దానికంటె మూడు ఎక్కువగును యథార్థము నెంతగిట్టనిదానినైనను తెల్పుము నిజమ్మకము వేడియోట్టల అవ్వకముగును

హైదరాబాదు సంపాదకులపుననుభవించు నిర్బంధములు ప్రభుత్వమువారు వారు వివేకముతో వ్రాయుటకుని యు, తగినంత కర్తవ్యజ్ఞానమున్ను రాజభక్తియు గలవారని యు నమ్మినట్లు తెల్పుటలేదా? ఈ విలదే ప్రభుత్వమువారు అహమ్మదు మొహియుద్దీనుగారికిని వారివృత్తి సోదరులకును ఎక్కడలేని ఆగౌరవము చేసినారు.

స్థానిక పత్రికల నిర్వాహకుల బుద్ధిని ప్రభుత్వమువారేల సందేహింపవలెను! రాష్ట్రభక్తి యనునది ఒక్క పోలీసువారి యొక్కయు వార్తాలయమువారి యొక్కయు సొత్తుమాత్రమే గాదు. పత్రికలను పరిపాలనను ఏనిర్బంధములేక విమర్శింపనీయవలెను. అప్పుడు పరిపాలనలో తప్పక అభివృద్ధికలుగును. వార్తాపత్రికలు పరిపాలనాదోషములు ప్రభుత్వశాఖలలోనున్నను వాటిని నిరోధించును. వార్తాపత్రికలపని అదియే.

గాంధిమహాత్ముని ఆరోగ్యాభివృద్ధి

గాంధిమహాత్మునికి ఈవారమందు బరువు క్రమముగా హెచ్చుచున్నది. జూను ౨౩ వ తేది ఉదయము వారితూకము ౯౨ పౌనులుండెను. ఆనిగారును, సి. రాజగోపాలాచారిగారును, సరోజినిదేవియు వారిని దర్శించి మాట్లాడిరి. జల్లరు, పురుషోత్తం పటేలు పటేలు, ఘరూవారు—ఈ డాక్టరులు గాంధిగారిని ౨౫ వ తేది ఉదయము పరీక్షించి వారిబరువు తృప్తికరముగ నున్నట్లును వారు ఇటునటు తిరుగగల్గుచున్నట్లును చెప్పిరి. అయినను మరికొంతకాలము మనశ్శరీరములకు శ్రమయివ్వకూడదనిరి. ౨౫ నాడు గాంధిగారి తూకము ౯౩¼ పౌనులుండెను.

జూలై ౧౨ నాడు కాంగ్రెసు నాయకులసభ

జూను ౨౬ వ తేదిరాత్రి ఆంగారును రాజగోపాలాచారిగారును సైలుకెలుపల పర్ణకుటి వద్దనున్న తదితర కాంగ్రెసు నాయకులును గాంధిగారితో కలిసి మాట్లాడి జూలై ౧౨ వ తేదినాడు పూనాయందు ప్రస్తుత రాజకీయ స్థితిని కాంగ్రెసుయొక్క కర్తవ్యమును చర్చించుటకు నిశ్చయించినట్లు ఈవిషయము న్యూసుపత్రిక చెప్పుచున్నది. గాంధిగారుకూడ ఆ సభకు హాజరై ఫలితము పత్రికా ప్రతినిధులకు తెల్పెదరట. ఆనిగారును సరోజినిదేవియు ఆహ్వానములను పంపుచున్నారు.

దోపిడులు

బొంబాయిలో రైకెల్లి దొంగతనముకొగ్గి బ్యాంకిలో డబ్బుదొంగతనము ఎక్కువగుచున్నది. జూను ౧౭ నాడు మధ్యాహ్నము షేకెమెమన్ వీధిలో సెంట్రలుబ్యాంకు ఆఫ్ యిండియా బ్రాంచిలో ఒకరు ఒక చెక్కును రూ ౫౦౦౦ లను తీసికొని వచ్చుచుండగా తనవిచూచుకొనగా డబ్బులేదు పోలీసులు వెదకుచున్నారు

కలకత్తాలో కొందరు బందిపోటుదొంగలు ఒకయింట్లో డబ్బుదోచుకొనబోగా జరిగిన పెనుగులాటలో ఒక స్త్రీకి గాయములయ్యెను. ఇద్దరు ౨౨ వ తేది ఉదయము అరెస్టు చేయబడిరి

—నగరదగ్గర రావినోగ్గులో చాలా బందిపోటులు జరిగినవని రిపోర్టులు వచ్చుటచే కొంతమంది పోలీసులు కాపలా యుంచబడిరి వారికి ౨౧ వ తేది అర్ధరాత్రి అనుమానింపదగినట్లు తిరుగుచున్న మొగ్గురిని చూచిరి పోలీసువారికిని ముగ్గురికి జరిగిన సంఘర్షణలో పదియెక్స్పెక్టరు చిన్నకత్తితో గాయపరచబడెను. అయినను అనుమానితులలో ఒకనిని పట్టుకొని ప్రధానము రివాల్వరును ..తీసికొనెను,

---

ఆషాఢశుద్ధ ఏకాదశిసోమవారము

3—7—1933 రాత్రి 9—30

„పెండ్లికొమరుని వేలము" అను వరవిక్రయ నాటకమునందు అసమాన ప్రఖ్యాతివహించిన

శ్రీ జగదీశ నాటకమండలివారిచే

వివేకవర్ధని హాలులో (గౌలిగూడ)

రాజాబహదూర్ వేంకట రామారెడ్డి ఓ. బి. యి. గారి అధిపత్యమున

మ. రా. శ్రీ. మురవరం ప్రతాపరెడ్డి బి. ఏ. బి. ఎల్. హైకోర్టు వకీలుగారిచే రచియింపబడిన

భక్తతుకారాం

అను నాటకము ప్రదర్శింపబడును.

రేట్లవివరము 2, 1-8, 1, 0-8-0, 0-4-0,

స్త్రీలకు ప్రత్యేకస్థలము

దేశీయ సంస్థానములు.

భావల్పూరులో లాటీదెబ్బలు

హిందూమహాసభయొక్క కార్యదర్శులగు పద్మరాజ్ జైనుగారును గణ్పత్ రాయ్ గారును భావల్పూరు పరిస్థితులగూర్చి జూను ౧౯ వ తేది నాడు ఈ ప్రకటన జేసిరి:—

"భావల్పూరులో అమిత భయంకరమైన పరిస్థితు లేర్పడినవి. జనులకు చేయబడు బాధల గూర్చి భయంకరమైన కథలు పత్రికలలో ప్రకటింపబడు చున్నవి. చాలమంది స్త్రీలును, పిల్లలును, పెద్దమనుష్యులును లాఠీదెబ్బలు తిని తీవ్రములైన గాయములను పొందినారు. ఒకచిన్నపిల్ల అగాయములతో చచ్చినట్లు చెప్పబడుచున్నది. ఆపిల్లతండ్రి సెఠ్ మోహన్లాలు జైలులో నున్నాడు. గాయపడినవారికి వైద్యసహాయ మీయబడుట లేదు. ముల్తాను సేవాసమితియొక్క అధ్యక్షులగు డాక్టరు ఘనశ్యామదాసుగారు వైద్యసహాయము చేయదలచగా సంస్థానాధికారులు అడ్డగించినారు. హిందూమహాసభవారు రెడ్‌క్రాసుసొసైటీ సహాయమును కోరినారు.

"శాస్త్రీయము, అల్వారు సంస్థానవిషయములలో వారి అభిప్రాయము ప్రాధాన్యతలేనట్టి చక్రవర్తిగారు శాంతిని నెలకొల్పుటకు సరియైన సమయమున ప్రవేశించరని చెప్పుటకు మేము సాహసించుచున్నాము. భావల్పూరు పరిస్థితినిగూర్చి ఒక కమ్యూనికును వెంటనే ప్రకటింపవలసిన అవసరము కలదని మేము ఇండియాప్రభుత్వమువారికి వినయముతో సూచించుచున్నాము."

హిందూనాయకులకు భావల్పూరు నవాబుగారి గౌరవము

భావల్పూరు జూను 22:—

రాజకీయ నిర్బంధితులను విడుదల చేసినందున పౌరులందరు చాల సంతసించిరి. హిందూ మహాసభాదియ ప్రముఖులు నాయకులను ఆహ్వానించి యాశీర్వదించిరి.

నవాబుగారు స్వయముగా తమసాలవద్దకు సైనిక మర్యాదలతో వెళ్లి విడుదలకు ముందుగా హిందూనాయకు లందరితోడను కరస్పర్శనము గావించిరి, తనకొరకు తెచ్చిన గౌరవమును వినయక్రమముగా వలదని తాను విడుదల చేయవచ్చిన వారందరు ఎండలోనే యుండిరని సెలవిచ్చిరి. విడుదలచేసిన వారందరితోడను కులాసాగా సంభాషించిరి, వారియెడ తనకు సానుభూతి గలదని అభయమిచ్చిరి. స్త్రీలలాఠీచార్జి విషయమై విని నప్పుడు నవాబుగారి మనస్సునకు చాలకష్టముగా నుండెను. స్త్రీలను రాజకీయ రంగమునకు తీసుకొనివచ్చుట సమంజసమ్ము కాదనియే వీరు అభిప్రాయపడిరి.

బహిరంగసభ జరిగెను. సభలో శుభప్రదమగు సంధిపరిష్కారమునకు సంతోషమును వెల్లడించుచు పలువురు ఉపన్యసించిరి సాంఘికసఖ్యతను సభవారు అపేక్షించిరి

మైసూరు శాసనసభ

తిరుపతి, కాశీలలో సత్రములకు గ్రాంటు

బెంగుళూరు జూను ౨౩:—

తిరుపతి కాశీలలో సంస్థానమువారు ౧౨౦ సంవత్సరముల క్రిందటినుండి అన్నదాన సత్రములను నిర్వహించుచున్నారు. వీటి ఖర్చునకుగాను ౩౪ లక్షల రూపాయలను కోరు అధికారతీర్మానము మైసూరు శాసనసభలో ఉపపాదింపబడెను. అనధికార సభ్యులు దీనిని ప్రతిఘటించుచు ఉపపాదించిన తీర్మానము ఓడిపోయెను. అనుకూలురు ౧౨ మంది ప్రతికూలురు ౨౭ మంది.

మైసూరు వెలుపలనుండు సంస్థలను నిర్వహించుటవలన సంస్థాన ప్రజలకు ప్రత్యక్షముగా మేలు చేకూరదనియు, ఆర్థిక దుస్థితిదినములలో వెలుపల సంస్థలను నిర్వహించుట అసమంజసమనియు గ్రాంటును ప్రతిఘటించువారి వాదము.

శాసనసభ ఘట్టకముండునుండి సంస్థానముచే నిర్వహింపబడుచున్న సంస్థల గ్రాంటులను రద్దుచేయుట అన్యాయమనియు, వీటిని నవీన నాగరికతాపద్ధతుల కనుగుణ్యముగా మార్పుచేయుంటయే ఉత్తమమనియు సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు అభిప్రాయపడిరి.

(౫ వ పేజి చూడుడు)

శ్రీయుత నాగేశ్వరరావుగారి ఉపవాసపూర్తి

పంతులుగారి ప్రకటనము

మద్రాసు, జూన్ ౨౩:—

"నా ఉపవాసదీక్ష విషయమై వెల్లడికావలసిన అంశము లున్నవి. దీక్షను చాలించిన తర్వాత నా నారోగ్యము సవరించి దీక్షా వివరములను గూర్చి చెప్పదలచి యున్నాను:

నా ఉపవాసదీక్ష ఆత్మశుద్ధికై, ఆత్మపరీక్షలకై ఉద్దేశింపబడినది. లౌకికవ్యవహారములలో దీనికెట్టి సంబంధము లేదు. కొన్ని సంవత్సరముల నుండియు మాఘమాల ప్రాంతమున ప్రతిసంవత్సరమునను కొలది దినములు ఉపవాసము చేయుచుంటిని. ఈ సంవత్సరము స్వకీయ, ప్రజాహిత కారణాంతరముల వలన అట్లు ఉపవాసము సలుపుటకు వీలుకాలేదు."

౧౨ వ తేది ఉదయము నేను ఉపవాసదీక్షను ప్రారంభించితిని ౧౫ లేక ౨౦ దినములు యీదీక్షను సాగింప అభిలషించితిని కాని జూనై ౧ తేదిన పూనాలో జరగనున్న కేంద్రహరిజన సంఘసమావేశమునకు ౧౫ తేదిన వాకు ఆహ్వానము వచ్చినది అందుచే దీక్షను త్వరితముగ చాలించుట వల్లనె యుక్తమని తలచి చనినవారి నడుమవని భావించి దీక్షను సమాప్తము చేసితిని. దీక్షను ౧౧ దినములు సాగించిన తర్వాత నేను వ్రతము ముగించితిని. ఈవ్యవధిలో నా తూనిక ౧౧౭ పౌనులనుండి ౧౦౨ పౌనులవరకు తగ్గినది. అనగా ౧౫ పౌనులు తూనికతగ్గెను. నాడి ౭౮ నుండి ౬౨ వరకుతగ్గెను. నేను యితర కష్టపరిస్థితు లేమియులేకయే సుకరముగా దీక్షను గడపితిని. ఉపవాసదీక్ష మూలమున నా శారీరక మానసిక శక్తులకెట్టి నష్టముకలుగలేదు. బహుశః నానిశక్తి అతిశయించి యుండవచ్చును.

"ఆధ్యాంతరహితమును యీ ఆత్మనమస్య అవ్యక్తముగను పరిష్కార యోగ్యము కానిదగను, నిష్ఫలముగను నిలిచి యుండగలదు."

(సం) కా. నాగేశ్వరరావు

*　　*

ఉపవాస వివరములు

నేటికి పదునొకండు దినములుగా కేవల జలపాన మాత్రముగా ఉపవసించుచున్న శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ధగధగమ్రగమారున నేటివరకును స్వస్థచేకూరినై నిర్విఘ్నముగా నిరశనవ్రతమును కొనసాగించి నేటి ప్రాతఃకాలమునందే ఉపవాస వ్రతసమాప్తి గావించిరి. ఉపవాస కారణములను వ్రతసమాప్తి యగుదనుకను బహిరంగము గావింప సంకల్పింపలేను. వినను ఉపవాసనాడు పలువురకు వెల్లడియగుట తటస్థించెను. ఆకారణమువలననే మిత్రులు, తదితరులనేకముగా ఉపవాస కారణములను గూర్చియు, శ్రీపంతులుగారి ఆరోగ్యమును గూర్చియు వివరములను తెలిసికొనుటకై తహతహ పడుచుండిరి. అందుచే నేటి ఉదయమునందే ఉపవాసమును విరమించుచు సంగ్రహము గానందు ఉపవాస విషయమును ప్రస్తావించి యుండిరి.

ఈ సందర్భమున ఆంధ్ర పత్రికా ప్రతినిధి నేను శ్రీపంతులుగారిని సందర్శించి కొన్ని వివరములను తెలిసికొనను. ఆంధ్రప్రతినిధి శ్రీపంతులుగారిని ఉదయమునకే మైలాపూరులో వారి స్వగృహమగు "శ్రీబాగ్" నందు సందర్శించిరి. శ్రీపంతులుగారు మేడపై దక్షిణపు వరాండాయందు "క్యాంపుకాటు" పైన పరుండియుండిరి. వారిప్రక్కనే వారి కుమారుడును అల్లుడు శ్రీశంభుప్రసాదు గారును కూర్చుండి వారితో ప్రసంగించుచుండిరి. శ్రీపంతులుగారు శుష్కించి యున్నటుల స్పష్టముగా చిహ్నములు కొన్పించుచున్నను, సుప్రసన్నమగు వదనముతో నలరారుచుండిరి. ఆంధ్రప్రతినిధితో ముచ్చటించునపుడు, ఉపవాసఫలితముగా చెప్పదగిన అశక్తతేమాత్రమును లేక స్పష్టముగను, ధారాళముగను మాటాడిరి. తాము గావించిన ప్రకటనయందు సూచించిన విషయములు తప్ప ప్రత్యేకముగా చెప్పదగిన యంశములేవియు లేవని చెప్పుచు, ఉపవాసమునుగూర్చి సామాన్యముగా ప్రజలగల అపోహలను ప్రారదోలి పోగొట్టుటకై స్వానుభవమునాధారముగా నైదొక ముచ్చటను తమ అభిప్రాయములను వెలిబుచ్చిరి. ఉపవాసము దైహిక, మానసిక నాడీశుద్ధియు నాలించి ప్రాణయొక్కటియును, అలవరింప దగినసాధనమనిరి.

భగత్‌లాల్ నారాయణ్‌జీ అత్తరువ్యాపారము

ముష్కీమహల్ హైదరాబాదు

మావద్ద అసలైనవియు రైన స్వదేశి అత్తరులు తైలము అగరుబత్తీలు మొదలుపూర్తి చాయెసబ్బులు యేదీ సరసలకు నవి అమ్మబడును.

కాదు—అవును!

కలకత్తాపోలీసుల మండగముల గూరి హోరు, మాలవ్యాలకు హోరాహోరి

కలకత్తా కాంగ్రెసు డెలిగేట్లపై బెంగాలు పోలీసుల మండగములనుగూర్చి మాలవ్యా హోరుల వాదమింకను ముగియలేదు. జూను ౨౧, ౨౨ తేదులలో మాలవ్యాగారు పోలీసులవలన దెబ్బలు తింటిమని చెప్పినవారినుండి సాక్ష్యము ను గైకొనినారు. ౨౨ వ తేది సాయంకాలము లక్నో వదలి ఆరోగ్యార్థమై మసూరీకి పోవుటకు ముందు మాలవ్యాగారు ఒక వాఙ్మూలమును సిద్ధముచేసిరి. దానిని పండిత మాలవ్యాగారు ౨౩వ తేది సాయంత్రము పత్రికలకు ప్రకటనార్థమిచ్చిరి. ఆవాఙ్మూలముక్రింద సంపూర్ణముగా ప్రచురింప బడుచున్నది.

కాంగ్రెసుకు హాజరగుటకు పోయినకాంగ్రెసువారికి తగిలిన దెబ్బలను గూర్చి నాకు తెలుపబడినది. నాకు చెప్పబడినదంతయు అసత్యమనియు అన్యాయమనియు మే ౨౨ నాడు సర్ సేమ్యుయల్ హోరుగారు 'ప్రజాసభ' (హౌస్ ఆఫ్ కామన్సు) లో తెల్పినారు. అంతట నేను వారికొక తంతిసందేశమును బంపితిని. వారు బహిరంగ విచారణకు ఉత్తరువు దయచేసెడు పక్షమున నావాదము సమర్థించుకొనుటకు నేను సాక్ష్యము చూపగలననియు, అట్టి విచారణ జరుపదలచినచో నేనుచేసిన ప్రకటనకు నన్ను ప్రాసెక్యూటు చేయవచ్చుననియు నేనందులో దెల్పితిని.

సర్ సేమ్యుయల్ హోరుగారు పైరెండు పద్ధతులలో నొకదానినైనను అవలంబింపలేదు. పోగా పైన మరల ప్రజాసభలో ఒకప్రశ్నకు జవాబుచెప్పుచు, వారు ఇండియా దొరతనమువారును బెంగాలు దొరతనము వారును కలకత్తా పోలీసులపై మోపబడిన నేరములు నిరాధారములనితెలచిరనియు తానుగూడ అనిశ్చయముతో చెప్పిరి. పూర్తిగా నేనేకీభవించుచున్నాననియు చెప్పిరి.

"గడచిన రెండురోజులలో నేను కాంగ్రెసుకు హాజరగుటకై కలకత్తాకు పోయిన ౨౦౦మంది సభ్యులను ౧౮ మందిని కలుసుకొని మాట్లాడితిని. వారు నాపిలుపుపై యిచటికి వచ్చిరి. కలకత్తాలో జరిగినదానినంతయు గూర్చి నేను వారిలో ప్రతివారిని విచారించితిని. వారి వాఙ్మూలములను పూర్తిగా గ్రహించినారు. ఈవాఙ్మూలముతోటి వాటినికూడ పత్రికలయందు ప్రచురణకై పంపుచున్నాను.

"నాగు నేను ఏప్రిలు ౯ వ తేదినాడు చేసిన ప్రకటన ఒక్కొక్కవిషయముగా సమర్థించిరనియు, వారును వారితోడి కాంగ్రెసువారును అనుభవించిన దెబ్బలగూర్చి ప్రభుత్వమువారి ప్రకటనలో ఒసగబడిన సమాధానమును వారు అసత్యమని నిరూపించినట్లును దీనివలన బోధపడగలదు. వారిలో కొందరికింకను గాయముల మచ్చలున్నవి. వాటిని నేను స్వయముగా చూచినాను. కలకత్తా కాంగ్రెసువద్ద హాజరై దెబ్బలుతిన్న మరి కొందరు కాంగ్రెసువారు పత్రికలలో ప్రకటించినట్టియు నాకు పంపినట్టియు వాఙ్మూలములుగూడ నావద్దయున్నవి.

"ఈ వాఙ్మూలముల నాధారము జేసికొనియు, అదివరకు నాకు పంపబడినట్టి వాఙ్మూలముల నాధారము జేసికొనియు విచారింపగా నాకు నేను చూపిన దోషములు నిజమేయనియు, ప్రభుత్వమువారి ప్రకటనలోని సమాధానములు అసత్యములును పరిహాసనీయములుననియు నాకు పూర్వముకంటె ఎక్కువగా దృఢమైనది. ప్రభుత్వమువారి సమాధానము అంతయు కప్పిపెట్టుటకు యత్నముచేసినట్లు స్పష్టము అగుచున్నది.

"వాఙ్మూలములో నేను నిరూపించిన నేరములును ప్రభుత్వమువారు వారి ప్రకటనలో నిచ్చిన సమాధానములును—రెండును నిజముగావనుమాట తేటతెల్లమే. నా వాఙ్మూలములు సత్యమని నిరూపించుటకు ఇదివరకువలెనే యిప్పుడును నేను సిద్ధముగా నున్నాను.

"సర్ సేమ్యుయల్ హోరుగారు గౌరవముతో రెండు వాఙ్మూలములను గూర్చి బహిరంగ విచారణ చేయింతురుగాకయని నేను కోరుచున్నాను. వారు అట్లుచేయరేని నిజము కనగొను భారమును ప్రజలకే వదలెదను."

"మాలవ్యాగారి వాఙ్మూలముతో వారు పరీక్షించిన ౧౮ మంది పేర్లును ఆ ౧౮ మంది వాఙ్మూలములును చేర్చబడియున్నవి.

మ. ఘ. వ. నిజాం రైల్వే

రాకపోకల కాలములు

పెద్దలైను

రాకలు

	సికింద్రాబాదు	హైద్రాబాదు
బెజవాడ-వాడి ప్యాసెంజరు	౧౪–౪౦	౧౫–౧౨
కాజీపేట-హైదరాబాదు మిక్సెడు	౫–౨౫	౬–౩౪
కాజీపేట-హైదరాబాదు ప్యాసెంజరు	౧౦–౧	౧౦–౩౫
వాడి-బెజవాడ ప్యాసెంజరు	౯–౧౭	౭–౪౯
వాడి కాజీపేట ప్యాసెంజరు	౧౬–౫౦	౧౬–౫
పూర్ణి ఉద్గిరు ప్యాసెంజరు	౨౨–౧౬	౨౧–౨౪

పోకలు

	సికింద్రాబాదు	హైద్రాబాదు
సికింద్రాబాదు-వాడి ప్యాసెంజరు	౯–౨౨	౯–౫౬
సికింద్రాబాదు-ఉద్గిరు-పూర్ణి ప్యాసెంజరు	౨౧–౩౫	౨౨–౧౦
వాడి-బెజవాడ ప్యాసెంజరు	౧౦–౨౦	౭–౫౪
వాడి కాజీపేట ప్యాసెంజరు	౧౭–౩౪	౧౮–౩౦
బెజవాడ-వాడి ప్యాసెంజరు	౧౬–౨౫	౧౬–౫౦
పూర్ణి-ఉద్గిరు & కాజీపేట మిక్సెడు	౨౨–౫౦	౨౧–౫౫

(చిన్నలైను)

రాకలు

	సికింద్రాబాదు	హైద్రాబాదు
ద్రోణాచలం-మన్మాడు ప్యాసెంజరు	౨౧—౦	౨౯—౧౪
మన్మాడు హైద్రాబాదు ,,	౨౧—౪౦	౨౨—౧౩
మన్మాడు హైద్రాబాదు ,,	౭—౪౭	౯—౨౫
మహబూబునగరు ,,	౧౧—౫౨	౧౧—౩౦

పోకలు

	సికింద్రాబాదు	హైద్రాబాదు
ద్రోణాచలం-మన్మాడు ప్యాసెంజరు మరియు ఫాస్టుమిక్సెడు	౨౦–౧	౨౦–౩౭
హైద్రాబాదు మన్మాడు ప్యాసెంజరు	౭–౫	౮–౨౫
సికింద్రాబాదు ద్రోణాచలం ప్యాసెంజరు	౬–౦	౬–౧౯
మహబూబునగరు ప్యాసెంజరు	౧౮–౩౨	౧౮–౫౨

క. హైద్రాబాదు వచ్చి మరల సికింద్రాబాదు పోయి అచటినుండి ౧౬–౨౫ గంటలకు వాడికి ప్యాసెంజరుగా పోవును.

ఖ ఈబండ్లు కాజీపేటవద్ద గ్రాండుట్రంకు యక్స్ప్రెసులతో కలుపును; మరియు బల్లార్షా, బెజవాడలకు పోవునట్టి ఫాస్టుమిక్సెడు బండ్లతో కలుపును.

గ. ఈబండ్లు కాజీపేటవద్ద ఢిల్లీనుండి వచ్చునట్టియు అచటికి పోవునట్టియు బండ్లతోను బెజవాడ బల్లార్షా ఫాస్టు మిక్సెడు బండ్లతోను కలుపును.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి వ్యాపారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను, బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారము చేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైద్రాబాదు అనివ్రాయుడు.

కోలు, ఖుబూలియతులు.

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలముగునట్లు మంచిమత్తులు చేర్చి, అందమగు కాగిదముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టపాఖర్చులు ప్రత్యేకము.

ప్రామిసరీనోట్లు

బలిష్ఠమగు కాగిదమున ముద్రించ బడినవి.

౧౦౦ కి రు ౨ లు. టపా ఖర్చులువేరు.

మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధము చేయబడును.

రసీదు ఫారములు, చెక్కుఫారములు, దరఖాస్తుఫారములు, టికెటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,

త్రూపుబజారు, హైద్రాబాదు

G No N 45

Reg No. M. 2185


STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy